**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది : 19 మార్చి, 2023.**

## రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధానికి ఖండన

రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న విజయవాడలోమహాధర్నాకు పిలుపునిచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలను రాష్ట్రంలో పలుచోట్ల అరెస్టులు చేయడం, నోటీసులు ఇవ్వడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అలాగే జి.వో.నెంబర్ 1కి వ్యతిరేకంగా ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన పౌరహక్కుల సంఘాల నాయకులు ముప్పాళ్ళ సుబ్బారావు సహా కార్యకర్తల్ని హౌస్ అరెస్టు చేశారు. మంగళగిరి, తాడేపల్లిలలో సిపియం నాయకుల్ని అరెస్టు చేశారు. తమ న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకోడానికి విజయవాడ బయలుదేరుతున్న కాటికాపర్లు, శ్మశాన కార్మికుల్ని కూడా అరెస్టు చేస్తున్నారు. కెవిపిఎస్‌రాష్ట్ర అధ్యక్షుడు ఒ.నల్లప్పను నిరోధించారు. ముఖ్యమంత్రి తిరువూరు పర్యటన సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లాల్లో అనేక మందిని అక్రమంగా అరెస్టు చేశారు. చనిపోయిన బంధువుల్ని పలకరించడానికి వెళ్తున్న వారిని కూడా అరెస్టు చేయడం దారుణం. దుర్మార్గం. ఇప్పటికైనా ఈ అప్రజాస్వామిక చర్యలకు స్వస్తి చెప్పి ప్రజల వాక్కును వినాలని సిపిఐ(యం) కోరుతున్నది. శాసనమండలి ఎన్నికల ఫలితాల తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోకుండా నిరంకుశ పద్ధతులతో ప్రజాగళాన్ని అణచివేయాలనుకోవడం అవివేకం. తక్షణం అరెస్టు చేసినవారిని విడుదల చేయాలని, నోటీసులను ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి